అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 11, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :288 | పేజీలు :05

## ఈత సరదాకు ఐదుగురు బలి

- కొండపోచమ్మ సాగర్ డ్యాంలో జల సమాధి
- నీటిలో మునిగి ఐదుగురు మృతి
- ప్రాణాలతో బయటపడిన మరో ఇద్దరు
- అందరూ హైదరాబాద్ కు చెందినవారే..
- ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీష్‌రావు విచారం

04

## రేపు జిల్లాకు పొంగులేటి



- హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష
- హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

04

# ఆ ఇద్దరు ఎవరు ?

**కలెక్టర్లతో నిన్న సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం**

### పలువురు అధికారుల పనితీరుపై అసంతృప్తి

- పద్ధతి మార్చుకోవాలంటూ హెచ్చరిక
- జాబితాలో ఉమ్మ డి జిల్లా నుంచి ఇద్దరు కలెక్టర్లు ?
- రెండు జిల్లాల పాలనాధికారుల తీరుపై ఆగ్రహం !
- సంక్షేమ పథకాల అమలులో అలసత్వం !
- ఫీల్డ్ విజిట్ లేకపోడం, స్కూళ్లలో తనిఖీలు చేపట్టకపోవడమూ కారణం






ఉమ్మ డి జిల్లాలోని ఇద్దరు కలెక్టర్ల పని తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. క్షేత్రస్థాయికి వెళ్లకపోవడం, రెసిడెన్షియల్ స్కూళ్లలో తనిఖీలు చేపట్టకపోవడం, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయడం, సంక్షేమ పథకాల అమలులో అలసత్వమే ఇందుకు కారణమని తెలుస్తోంది. తెలంగాణ సచివాలయంలో నిన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ భేటీలో పలువురు అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేయడంతోపాటు పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలుస్తోంది. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్‌ల పని తీరుపై సీఎం గుర్రుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ జాబితాలో ప్రధానంగా ఉమ్మ డి జిల్లాకు చెందిన ఇద్దరు కలెక్టర్లు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వీరిద్దరూ విఫలమయ్యారనే టాక్ వినిపిస్తోంది.

02

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి







## ఆరుగురు మనోళ్లే..

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఓరుగల్లు వాసులు
- ఉమ్మ డి జిల్లా అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ ?
- పులి సరోత్తంరెడ్డికి బీజేపీ మద్దతు
- పీఆర్టీయూ టీఎస్ నుంచి పింగిళి శ్రీపాల్‌రెడ్డి
- టీఎస్‌సీపీఎస్ఈయూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి
- గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) నుంచి దుర్గం రవి
- స్వతంత్ర అభ్యర్థులుగా కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్,
- ఉమ్మ డి వరంగల్ జిల్లా రిటైర్డ్ డీఈవో చంద్రమోహన్ !

02



## బెంగాల్ టైగర్స్ ఎంక్లోజర్స్ ప్రారంభం

- పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం, ఎమ్మెల్యే నాయిని

05



## క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభం

- పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ, మేయర్, కుడా చైర్మన్ తదితరులు
- ఉత్సాహంగా ప్రాపర్టీ షోకు హాజరైన జనం

04

## అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



05

## 9 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఘటన

03

శనివారం
11.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక




శుక్రవారం కలెక్టర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి (ఫైల్)

- కలెక్టర్లతో నిన్న సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం
- పలువురు అధికారుల పనితీరుపై అసంతృప్తి
- పద్ధతి మార్చుకోవాలంటూ హెచ్చరిక
- జాబితాలో ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు కలెక్టర్లు ?
- రెండు జిల్లాల పాలనాధికారుల తీరుపై ఆగ్రహం !
- సంక్షేమ పథకాల అమలులో అలసత్వం !
- ఫీల్డ్ విజిట్ లేకపోవడం, స్కూళ్లలో తనిఖీలు చేపట్టకపోవడమూ కారణం

# ఆ ఇద్దరు ఎవరు ?

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు కలెక్టర్ల పని తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. క్షేత్రస్థాయికి వెళ్లకపోవడం, రెసిడెన్షియల్ స్కూళ్లలో తనిఖీలు చేపట్టకపోవడం, ఆఫీసుల్లోనే కూర్చుని పని చేయడం, సంక్షేమ పథకాల అమలులో అలసత్వమే ఇందుకు కారణమని తెలుస్తోంది. తెలంగాణ సచివాలయంలో నిన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ భేటీలో పలువురు అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేయడంతోపాటు పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలుస్తోంది. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్‌ల పని తీరుపై సీఎం గుర్రుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ జాబితాలో ప్రధానంగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు కలెక్టర్లు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వీరిద్దరూ విఫలమయ్యారనే టాక్ వినిపిస్తోంది.

### ఉమ్మడి జిల్లాలో మొత్తం ఆరుగురు ..

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఆరుగురు కలెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పీ ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్‌గా డాక్టర్ సత్యశారద, మహబూబాబాద్ కలెక్టర్‌గా అద్వైత్‌కుమార్ సింగ్, జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ భాషా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా రాహుల్‌శర్మ, ములుగు జిల్లా కలెక్టర్‌గా ఎస్ దివాకర ఉన్నారు. వీరిలో నలుగురు ఆఫీసర్ల పని తీరుపై సంతృప్తికరంగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి మిగిలిన మరో ఇద్దరు కలెక్టర్లపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ రెండు జిల్లాల కలెక్టర్ల పని తీరు సరిగా లేదంటూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌కు రిపోర్టు అందినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేగాక సంక్షేమ పథకాలను లబ్దిదారులకు చేర్చడంలోనూ, ఫీల్డ్ విజిట్ చేయడంలోనూ ఈ ఇద్దరూ ఉమ్మడి జిల్లాలో మిగిలిన వారికంటే వెనకబడ్డారనే టాక్ ఉంది. దీని ఆధారంగానే ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి నిన్న మీటింగ్‌లో కలెక్టర్లకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఒకవేళ ఎవరికైనా కలెక్టర్‌గా పనిచేయడం ఇష్టం లేకపోతే చెప్పండి.. వేరేచోట పోస్టింగ్ ఇస్తా అని చెప్పడం గమనార్హం. మీరు మంచి పేరు తెచ్చుకుని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించడంతోపాటు ఎప్పటికప్పుడు పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించడం గమనార్హం.

# ఆన్ లైన్ బెట్టింగ్ కు యువకుడి బలి

* ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య
* వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన



అక్షరదర్బార్, వరంగల్: ఆన్‌లైన్ గేమింగ్‌కు యువత బానిసవుతోంది. సరదాగా మొదలుపెట్టి ఆ తర్వాత ఎడిక్ట్ అవుతున్నారు. అంతటితో ఆగకుండా కొంతమంది యువకులు అప్పులు చేసి మరి గేమ్స్ ఆడుతున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌తో తమ ఆస్తులను కోల్పోతున్న వారు కొందరైతే.. అప్పుల్లో కూరుకుపోయి చివరకు ప్రాణాలు తీసుకుంటున్న వాళ్లు మరికొందరు. ఆన్‌లైన్ గేమ్స్ కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఆన్‌లైన్ బెట్టింగ్ ఉమ్మడి జిల్లాలో ఓ యువకుడిని బలి తీసుకుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన లైశెట్టి రాజు కుమార్ (26) అనే యువకుడు ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడ్డాడు. ఈక్రమంలోనే రూ. 30 లక్షల వరకు పోగొట్టుకోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉరేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. యువకుడి ఆత్మహత్య కుటుంబంలో విషాదం నింపింది.

### గత నెలలో ముగ్గురు..

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో గత నెలలో ఇలాంటి హృదయవిదారక ఘటనే చోటుచేసుకుంది. ఆన్‌లైన్ గేమ్స్.. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. రూ. 30 లక్షలకు అప్పు చేరడంతోపాటు వడ్డీలు పెరిగిపోవడంతో తీర్చేదారి లేక కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. వరంగల్ ఎంజీఎం దవాఖానాలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే.

# ఆరుగురు మనోళ్లే..




- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఓరుగల్లు వాసులు
- ఉమ్మడి జిల్లా అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ ?
- పులి సరోత్తంరెడ్డికి బీజేపీ మద్దతు
- పీఆర్టీయూ టీఎస్ నుంచి పింగిళి శ్రీపాల్‌రెడ్డి
- టీఎస్‌సీపీఎస్ఈయూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి
- గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) నుంచి దుర్గం రవి
- స్వతంత్ర అభ్యర్థులుగా కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్,
- ఉమ్మడి వరంగల్ జిల్లా రిటైర్డ్ డీఈవో చంద్రమోహన్ !

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయ, ఉపాధ్యాయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. గత డిసెంబర్ 31న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయగా, త్వరలోనే నోటిఫికేషన్ జారీ కానుంది. ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఫిబ్రవరి, మార్చి నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మొత్తం 24, 905 మంది టీచర్ ఓటర్లు ఉన్న ఎన్నికను అన్ని ఉపాధ్యాయ సంఘాలతోపాటు పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి. గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతున్నాయి. ఇప్పటికే పలువురు అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే ఎన్నికల్లో తలపడే వారిలో ఇప్పటి వరకు ఆరుగురు ఓరుగల్లుకు చెందిన వారే కావడం ఆసక్తి రేపుతోంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఉమ్మడి జిల్లావాసుల మధ్యే ఉండనున్నట్లు తెలుస్తోంది. బీజేపీ మద్దతుతో పులి సరోత్తంరెడ్డి, పీఆర్టీయూ టీఎస్ నుంచి పింగిళి శ్రీపాల్‌రెడ్డి, టీఎస్‌సీపీఎస్ఈయూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి పోటీలో ఉన్నారు. ఇక కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా రిటైర్డ్ డీఈవో చంద్రమోహన్‌తోపాటు గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) నుంచి దుర్గం రవి పోటీపడుతుండటం ఉత్కంఠ రేపుతోంది.

### సరోత్తంరెడ్డికి బీజేపీ మద్దతు

వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డిని ఆపార్టీ అధిష్టానం ఖరారు చేసిన సంగతి తెలిసిందే. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం మందలొరిపల్లె గ్రామానికి చెందిన సరోత్తంరెడ్డి ప్రస్తుతం హన్మకొండలో నివసిస్తున్నారు. 1984లో ఉపాధ్యాయ వృత్తిలోకి చేరిన ఆయన.. 2019లో స్వచ్ఛంద విరమణ తీసుకున్నారు. అదే సంవత్సరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసి 11 శాతం ఓట్లు సాధించారు. పీఆర్టీయూలో కీలక భూమిక పోషించిన సరోత్తంరెడ్డి 2004 నుంచి 2012 వరకు పూర్వ జిల్లా అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కొనసాగారు. తర్వాత బీజేపీలో చేరారు. తెలంగాణ టీచర్స్ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గానూ పనిచేశారు.

### టీఎస్ సీపీఎస్ఈయూ నుంచి వెంకటస్వామి

వరంగల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ కొలిపాక వెంకటస్వామి పోటీలో నిలిచారు. ఎంజీఎంలో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడిగా, మాజీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న ఆయన వరంగల్–ఖమ్మం– నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. సీపీఎస్ రద్దే ఏకైక లక్ష్యంగా తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ఈయూ) నుంచి తలపడనున్నారు. ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ ప్రకటించి ప్రచారం చేపడుతున్నారు. అంతేగాక నగరానికి చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా డీఈవోగా పనిచేసి రిటైరైన చంద్రమోహన్, కాకతీయ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కుడా) మాజీ చైర్మన్, ప్రముఖ విద్యాసంస్థల అధినేతగా పేరొందిన సుందర్‌రాజ్ యాదవ్, గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) నుంచి దుర్గం రవి వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలపడుతున్నారు.

### పింగిలి శ్రీపాల్ రెడ్డి విస్తృత ప్రచారం

వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గానికి పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థిగా నుంచి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని బరిలో నిలిచారు. అక్టోబర్ 15న హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో పింగిలి అభ్యర్థిత్వాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఇక అప్పటి నుంచి ఆయన ఉమ్మడి మూడు జిల్లాల్లో విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. శ్రీపాల్‌రెడ్డి స్వస్థలం వరంగల్ జిల్లాలోని నెక్కొండ.



కాళేశ్వరం భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి

## అధికారం ఇచ్చిన
# జనాన్ని అరిగోస పెడుతోంది

- కాంగ్రెస్ పై శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ధ్వజం
- పుట్ట మధుకర్ తో కలిసి చిన్నకాళేశ్వరం భూనిర్వాసితులను కలిసిన సిరికొండ

అక్షరదర్బార్, మహాదేవపూర్: అధికారం ఇచ్చిన ప్రజలను అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్న భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలంలోని ఎలకేశ్వరం, సూరారం గ్రామాల భూనిర్వాసితులను శనివారం ఆయన, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కలిశారు. సమస్యపై భూ నిర్వాసితులతో మాట్లాడారు. అనంతరం మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టనష్టాలను అనుభవించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలను అనేక అన్యాయాలకు గురిచేసిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు ఆ విషయంలో విఫలం అయ్యారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామన్న విషయంపై మంత్రిని ప్రతిపక్ష హోదాలో తాము ప్రశ్నిస్తే బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన ఆయన ప్రజలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టు పనులు చేపట్టిన ఏజెన్సీ సైతం రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించిన తర్వాతే పనులు చేయాలని అన్నారు. పోలీసుల పహారాలో పనులు కొనసాగిస్తామంటే సహించే లేదని పుట్ట మధుకర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంగన్ వాడీ కేంద్రంలో
# ముగ్గుల పోటీ

హనుమకొండ జిల్లా మడికొండ లోని అంగన్ వాడి కేంద్రం లో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసి పిల్లల తల్లులు ముగ్గుల పోటిల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు వేసిన రంగు రంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. అనంతరం పోటిల్లో పాల్గొన్న మహిళలకు అంగన్ వాడి సూపర్వైజర్ రజిత బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు బలవర్ధక ఆహారం అవసరం అని చెప్పారు. చిన్న పిల్లలు ఉన్న కుటుంబ సభ్యులు అందరూ కలిసి పొదుపు చేసినపుడే పిల్లలకు బంగారు భవిష్యత్తు సాధ్యం అవుతుందని అన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు డబ్బులు పొదుపు చేసుకునే అంశంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు తల్లులు మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ వెంకటలక్ష్మి, చిన్నారుల తల్లులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ..

దుగ్గొండి, అక్షర దర్బార్# గుండెపోటుతో మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించారు మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లకిడె లింగరావు గుండెపోటుతో శనివారం మృతిచెందగా ఎమ్మెల్యే దొంతి మృతదేహానికి పూల మాలవేసి నివాళుర్పించారు. అనంతరం ప్రజల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూర్ కిరణ్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవి వర్మ , శివాజీ బండారు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు






ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# శ్రీ వేదలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండలం పెద్ద కోడెపాక శ్రీ వేద పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లులు ముగ్గుల పోటీలో పాల్గొని చూడ చక్కని రంగవల్లులతో అలరించారు. అదేవిధంగా పిల్లలకు భోగి పండ్లతో ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు మార్క అరుణ, జ్యోతి, రాజేశ్వరి, దేవిక, దేవేంద్ర, అనిత, భవాని, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టు



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: గత 32 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ అలియాస్ సతీష్ శనివారం భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు ఎస్పీ మీడియా సమావేశంలో మావోయిస్టు మచ్చ సోమయ్య వివరాలు వెల్లడించారు.

## 13న గోదాదేవి రంగనాయక కళ్యాణ మహోత్సవం

అక్షర దర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో ఈనెల 13వ తేదీన ఉదయం 10:30లకు గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవము కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈవో మారుతి ఓ ప్రకటన లో పేర్కొన్నారు. అత్యంత వైభవంగా నిర్వహించే కల్యాణ మహోత్సవానికి భక్తజనం తరలి రావాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## బిజెపి సంగెం మండల అధ్యక్షుడిగా చంద్రమౌళి

అక్షర దర్బార్ సంగెం : సంగెం మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా దామరుప్పుల చంద్రమౌళిని నియమించినట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి వెల్లడించారు. గతంలో గ్రామ అధ్యక్షుడిగా, మండల ఉపాధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చేసిన కృషిని గుర్తించి సంగెం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వచ్చే వరకు కృషి చేస్తానని తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి
# ప్రపంచానికి ఆదర్శం

- నర్సంపేట కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్
- వివేకానంద కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు

నర్సంపేట, అక్షర దర్బార్: తెలంగాణ రాష్ట్రంలోని సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని నర్సంపేట పట్టణం 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని 10వ వార్డు వరగంల్ రోడ్డులోని స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా కొనసాగించాలన్నారు. నర్సంపేటకు ముఖ ద్వారం గా ఉన్న స్వామి వివేకానంద కాలనీ వాసులు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మేడవరపు కమలాకర్ రావు, గీతాంజలి స్కూల్ చైర్మన్ సుబ్బారావు, కాలని ప్రధాన కార్యదర్శి దార గణేష్, కోశాధికారి పాసికంటి రమేష్ , ముగ్గుల పోటీ కన్వీనర్ గా మోత ఇంద్రసేనా రెడ్డ, కో కన్వీనర్ గా ఎండి రాయబోసు, అలువాల బిక్షపతి, రాజు, దేవులపెల్లి సతీశ్, పెండెం భాస్కర్, కుమారస్వామి పారాచికపు సదానందం కాలనీ సభ్యులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్ పద్మ ప్రసాద్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# ఈత సరదాకు ఐదుగురు బలి

- కొండపోచమ్మసాగర్ డ్యాంలో జల సమాధి
- నీటిలో మునిగి ఐదుగురు మృతి
- ప్రాణాలతో బయటపడిన మరో ఇద్దరు
- అందరూ హైదరాబాద్ కు చెందినవారే..
- ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీష్‌రావు విచారం



కొండ పోచంపల్లి రిజర్వాయర్ లో గాలిస్తున్న స్థానికులు

అక్షరదర్బార్, సిద్దిపేట: పండుగ వేళ సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జిల్లాలోని మర్కుర్ మండలం కొండపోచమ్మసాగర్ డ్యాంలో పడి ఐదుగురు యువకులు మృతి చెందారు. హైదరాబాద్కు చెందిన ఏడుగురు యువకులు డ్యాంలో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వీరిలో ఐదుగురు నీటిలో మునిగి చనిపోయారు. ఇద్దరు యువకులు ప్రాణాలతో బయటపడ్డారు. మృతులను ధనుష్(20), లక్కీ (17), దినేష్(17), తాయిలు(20), జతిన్(17) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను వెలికితీశారు. నీటి లోతును అంచనావేయలేక పోవడంతో వారంతా మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. ప్రమాదంలో మృగంక్ (17), ఎండీ ఇబ్రహీం (17) మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఐదుగురి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా ముషీరాబాద్, కవాడిగూడ, ఖైరతాబాద్, రాంనగర్లో ఉంటున్నారు.

ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీష్‌రావు విచారం

కొండపోచమ్మ ప్రాజెక్టులో ఐదుగురు యువకుల మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు దగ్గరుండి పరిస్థితిని పర్యవేక్షించాలని, తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ ప్రమాదంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ మంత్రి మాజీమంత్రి హరీశ్ రావు కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభం

- పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ, మేయర్, కుడా చైర్మన్ తదితరులు
- ఉత్సాహంగా ప్రాపర్టీ షోకు హాజరైన జనం

అక్షరదర్బార్, హనుమకొండ: క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షో 3వ ఎడిషన్ శనివారం హనుమకొండ 100 ఫీట్ల రోడ్ లోని వడ్డేపల్లి వద్ద గల పీజీఆర్ గార్డెన్ లో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ ఎస్ సమ్మారావు, క్రెడాయి రాష్ట్ర, వరంగల్ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రెడాయి వరంగల్ అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి అధ్యక్షతన కనుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం, ఎమ్మెల్యే నాయిని, శాసనమండలి వైస్ చైర్మన్ బండా, మేయర్ సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల, జెడ్పీ మాజీ చైర్మన్ సాంబారి, క్రెడాయి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. రెండు రోజులపాటు జరిగే ఈ 3వ ఎడిషన్ లో వరంగల్ నగరంలోని వివిధ సంస్థలు తమ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. తొలిరోజు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ ప్రాపర్టీ షోకు హాజరయ్యారు. క్రెడాయ్ వైస్ ప్రెసిడెంట్స్ నాయిని అమరేందర్ రెడ్డి, ఎస్ అమరలింగేశ్వరరావు, ఎం రవీందర్ రెడ్డి, వరంగల్ సెక్రటరీ జే మనోహర్, జాయింట్ సెక్రటరీలు రాజేందర్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, ఈసీ మెంబర్ ఏ నాగరాజుతో పాటు సత్యనారాయణరెడ్డి, పావుశెట్టి సునీల్, పిన్నింటి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లాకు పొంగులేటి

### హనుమకొండ కలెక్టరేట్ లో సమీక్ష

హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అక్షరదర్బార్, హన్మకొండ: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రేపు (ఆదివారం) నగరానికి రానున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కలెక్టర్ల కార్యాచరణపై నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేయనున్నారు. సమీక్షా సమావేశం అనంతరం ప్రెస్ మీట్‌లో మంత్రి మీడియాతో మాట్లాడనున్నారు.

## 9 మంది మావోయిస్టుల లొంగుబాటు

### ఛత్తీస్ గఢ్ లోని సుక్మా జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఇద్దరు మహిళా నక్సలైట్లు సహా తొమ్మిదిమంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు నక్సలైట్లపై ఒక్కొక్కరికి రూ. 8 లక్షలు, నలుగురిపై రూ. 5లక్షలు, ఒక మహిళా నక్సలైట్‌పై రూ. 3 లక్షలు, ఒక మగ, మరొక మహిళపై రూ. 2 లక్షల రివార్డు ఉంది. వీరందరిపై మొత్తంగా రూ. 43 లక్షల రివార్డు ఉన్నట్లు సుక్మా జిల్లా పోలీస్ ఉన్నతాధికారి కిరణ్ చవాన్ తెలిపారు.

## రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం

- నేతన్న పొదుపు నిధి, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాల అమలుకు నిర్ణయం
- చేనేత కార్మికుల సంబరాలు

అక్షరదర్బార్, జనగామ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత, మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం రూ. 168 కోట్లతో చేనేత అభయహస్తంలో భాగంగా నేతన్న పొదుపు నిధి, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలను అమలు చేసేందుకు నిర్ణయించింది. నేతన్న **పొదుపు:** చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకం యొక్క కాలపరిమితి 36 నెలల నుంచి 24 నెలలకు తగ్గించడం జరిగింది. ఈ పథకంలో భాగంగా చేనేత కార్మికులు తమ యొక్క వేతనంలో 8% జమ చేస్తే, ప్రభుత్వ వాటా 16% జమ చేయనుంది. మరమగ్గాల కార్మికులు తమ వేతనంలో 8% జమ చేస్తే, ప్రభుత్వ వాటా 8% జమ చేయనుంది. కార్మికుని వాటా గరిష్టంగా రూ. 1200 జమ చేసుకోవడానికి అర్హులు.

**నేతన్న భద్రతా:** చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న భద్రత కింద కార్మికుడు ఏదైనా కారణం చేత మరణించిన వారి నామినీకి రూ.5 లక్షలు విడుదల చేసింది. వృత్తిలో ఉండి వయసుతో సంబంధం లేకుండా ఉన్న కార్మికులకు ఈ పథకం అమలు కానుంది.

**నేతన్న భరోసా:** ఈ పథకం ద్వారా చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.18000, చేనేత అనుబంధ కార్మికుల రూ. 6000 చొప్పున ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుంది. చేనేత అభయహస్తం పథకం అమలుకు నిర్ణయించడం పట్ల జనగామ జిల్లాలోని చేనేత సంఘాల నేతలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## నాపాక సర్వతోభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో గత రెండు రోజులుగా నాపాక సర్వతోభద్ర దేవస్థానం(ఆది ఏకశిలా క్షేత్రం) జాతర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుస్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపాక ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రజలు

అక్షరదర్బార్, టేకుమట్ల : సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల కోసం నేతన్న పొదుపు పథకం, నేతన్న భరోసా పథకం, నేతన్న భద్రతా పథకం కింద జీవో నంబర్ 3 ద్వారా రూ.163 కోట్లు విడుదల చేసిన సందర్భంగా శనివారం టేకుమట్ల మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షుడు ఆడెపు సంపత్ పాల్గొని మాట్లాడాతూ చేనేత కార్మికుల సంక్షేమానికి మంచి పథకాలు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి టేకుమట్ల చేనేత కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వంగ నరేష్, చేనేత కార్మికులు దూడం రాములు, మాచర్ల రాజేష్, మచ్చగిరి ప్రశాంత్, ఓదెలు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.




- పంచాయతీ ఎన్నికల్లో పోటీకి సైఅంటున్న అభ్యర్థులు
- చిన్న గ్రామమైనా భారీగా పెట్టేందుకు రెడీ..
- రిజర్వేషన్లపై ఎటూ తేల్చని ప్రభుత్వం
- ఖరారైతే రంగంలోకి దూకడానికి యువత సమాయత్తం
- కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉరకలేస్తున్న ఉత్సాహం
- పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉండడంతో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదల
- ఈ సారి పోటీలో యువకులే అధికం

# ఖర్చుకు తగ్గేదేలే..!

అక్షర దర్బార్, శాయంపేట : త్వరలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ కోలాహలం నెలకొంది. రాజకీయంగా గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ పదవి ఎంత కీలకం అన్న విషయం తెలిసిందే. దాదాపుగా 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ తరపున గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసేందుకు తీవ్రంగా పోటీ ఉన్నట్లు కనబడుతుంది. అయితే అధికార పార్టీ నుంచి బరిలో నిలిచేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని సమాచారం. రిజర్వేషన్లపై ప్రభుత్వం తేల్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ రానుంది.

## కార్యకర్తల ఉత్సాహం

దాదాపుగా 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈసారి ఎలాగైనా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని చాలామంది కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం కనిపిస్తుంది. సర్పంచ్ పదవి కోసం ఎంత ఖర్చైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు, ఖర్చుకు తగ్గేదిలే గ్రామాల్లో ఆశావాహుల అభ్యర్థులు ప్రాంత ప్రజలకు తెగేసి చెబుతున్నట్టు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థులు స్థానిక నాయకుల చేతుల మీదిగానే గ్రామాల్లో ఖర్చు చేయించారు. ఇప్పుడు తమ వంతు వచ్చిందని అభ్యర్థులు అనుకుంటున్నారు.

## సర్పంచ్ పదవి కోసం పెరిగిన అంచనాలు

మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నవి. సర్పంచ్ గా పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు చిన్న గ్రామాల్లో కనీసం 15 లక్షలు ఖర్చు అవుతాయని, పెద్ద గ్రామపంచాయతీలు అయితే 50 లక్షల వరకు అవుతాయని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లకు ఇంతిచ్చారు. ఇప్పుడు ఎంత ఇస్తారో చూద్దాం. గ్రామాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి.

# బెంగాల్ టైగర్స్ ఎంక్లోజర్స్ ప్రారంభం

**- పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం, ఎమ్మెల్యే నాయిని**

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నూతనంగా రెండు రాయల్ బెంగాల్ టైగర్స్ కోసం ఏర్పాటు చేసిన ఎన్ క్లోజర్ హాగ్ డీర్ బార్కింగ్ డీర్ల ఎంక్లోజర్స్, అడవి దున్నల ఎంక్లోజర్స్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ తో కలిసి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రూపొందించిన క్యాలెండర్ ను, జంతువులను దత్తత తీసుకోవడానికి సంబంధించిన కరపత్రాన్ని, సందర్శకులు పార్క్ లో వినియోగించడానికి వీలుగా తయారు చేసిన బట్ట సంచులను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కార్పొరేటర్లు రావుల కోమల, మామిండ్ల రాజు, అటవీ శాఖ ఉన్నతధికారులు పాల్గొన్నారు.



బెంగాల్ టైగర్ ఫొటోను విడుదల చేస్తున్న మంత్రులు

# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, రేగొండ : పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో తీరుతుందని, పేదరికమే గీటురాయిగా ఎంపిక ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం ఎమ్మెల్యే రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 23,02,668 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. ఐదు లక్షల తో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో అట్టి సందేహాన్ని నివృత్తి చేసేందుకే ఈరోజు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముగ్గు పోసిన రోజు నుండి కేవలం 20 రోజుల్లోనే అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, జడ్పిటిసి సాయిని విజయ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, కాటారం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. శనివారం హైదరాబాద్ లోని మంత్రి ఛాంబర్ లో క్యాలెండర్ ని ఆవిష్కరణ చేశారు.క్యాలెండర్ ని ఆసక్తిగా పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు బాగుందని కితాబు ఇచ్చారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ గారు, కమీషనర్ E. శ్రీధర్ గారు, RJC రామకృష్ణారావు గారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మగారు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి గారు, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఉప ప్రధానార్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

# క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత

అక్షర దర్బార్, శాయంపేట : మండలం రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న రైజింగ్ స్టార్ యూత్ క్రీడాకారులకు మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి లోయర్ టీ షర్ట్ లు అందించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటారని, యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని క్రీడలలో గెలుపోటములు సహజమేనని క్రీడా స్ఫూర్తితో స్నేహపూరిత వాతావరణం లో క్రీడలు ఆడాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ యొక్క కార్యక్రమంలో శాయంపేట మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, మైలారం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్, బీర్గు రాకేష్, రైజింగ్ స్టార్ యూత్ నాయకులు నాగుల కళ్యాణ్, మురహరి సూర్య, బాసని అఖిల్, బాల్నే నాగరాజు పాల్గొన్నారు.



ఆదర్శ వాణీ పాఠశాలలో భోగి మంటలు




అక్షర ది స్కూల్లో సంక్రాంతి వేడుకలు..

# గీత కార్మికుడికి గుండెపోటు

**- తాటి చెట్టుపైనే మృతి**

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ నగరంలోని హనుమకొండ గోపాల్ పూర్ లో దారుణం జరిగింది. గీత కార్మికుడు గుండెపోటుతో తాటి చెట్టుపైనే మృతి చెందటం విషాదాన్ని చిమ్మింది. పరిమళ కాలనీలో శనివారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న గీత కార్మికుడు బైరగోని యాదగిరి (59) గుండెపోటుతో చెట్టుపైనే ప్రాణాలొదిలినట్లు తెలిసింది. మృతదేహం తాటి చెట్టుపై కిందకు వేలాడుతుండటం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది.

